ప్రపంచ యుద్ధం మొదలైంది



ఉక్రెయిన్‌కు అండగా ఉన్న దేశాలపైనా దాడికి వెనుకాడం
రష్యా అధ్యక్షుడు పుతిన్ హెచ్చరిక
ఇది వరల్డ్ వార్-3 : ఉక్రెయిన్ మాజీ సైన్యాధిపతి జలుజ్నీ > 8

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శనివారం SATURDAY 23.11.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16
సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 148 || వెల (Price) రూ.6.50

అష్టమి

సూర్యోదయం: 6-25, సూర్యాస్తమయం: 5-39. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: అష్టమి రాత్రి 7-58 వరకు. నక్షత్రం: మఖ రాత్రి 7-28 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 4-24 నుంచి మర్నాడు ఉదయం 6-11 వరకు. రాహుకాలం: ఉదయం 9-14 నుంచి ఉదయం 10-38 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-26 నుంచి ఉదయం 7-56 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-49 నుంచి సాయంత్రం 6-34 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline



## రేవంత్ బ్రదర్స్ వల్లే..

కొండారెడ్డిపల్లిలో పాంకుంట్ల సాయిరెడ్డి **ఆత్మహత్య**

# చచ్చిపోతున్న!

**సీఎం స్వగ్రామంలో మాజీ సర్పంచ్ సూసైడ్ నోట్**


పాంకుంట్ల సాయిరెడ్డి. 85 ఏండ్ల వ్యక్తి. స్వయానా రైతు. అంత ఆషామాషీ మనిషేం కాదు. సుదీర్ఘంగా రాజకీయాల్లో నలిగినవాడు. 13 ఏండ్లు సర్పంచ్‌గా పనిచేసిండు. ఆయన ప్రాణాలు అన్యాయంగా గాల్లో కలిసిపోయినయ్. కారణం.. రేవంత్, ఆయన బ్రదర్సేనని సాయిరెడ్డే స్వయంగా తన సూసైడ్ నోట్‌లో రాసి చనిపోయిండు. ముదిమి వయసులో, ముసలితనంలో ప్రశాంతంగా జీవించాల్సిన సాయిరెడ్డి బలవంతంగా ప్రాణాలు తీసుకోవడానికి కారకులెవరు? ముఖ్యమంత్రి స్వగ్రామం కొడంగల్ నియోజకవర్గంలోని కొండారెడ్డిపల్లిలో ఏ అరాచక కాండ రాజ్యమేలుతున్నది?

సొంత ఊరివాడన్న ప్రేమలేదు. తమ కులంవాడేనన్న ఆప్యాయత లేదు. మాజీ సర్పంచ్ అన్న గౌరవం లేదు. 85 ఏండ్ల ముదుసలి అన్న దయకూడా లేదు. ఇది రౌడీ రాజ్యమా? ఎవరు ఎదురొస్తే.. ఎవరు ఎదిరిస్తే.. వాళ్లను వేధించడమేనా ఇప్పుడు జరుగుతున్నది? బలహీనులనూ బాధించే ఈ కిరాతకమేమిటి? వృద్ధులనూ వదలని వికృతమేమిటి? అధికారం అండ చూసుకుని అరాచకీయం వికటాట్టహాసం చేస్తున్నదా?

ఇది తెలంగాణనా? ఫ్యాక్షన్ రాజ్యమా?

- వాళ్ల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్న..
- దారి ఇస్తామని చెప్పి కక్షతో ఇంటికి అడ్డంగా గోడ కట్టిండ్రు
- సూసైడ్ నోట్‌లో కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఆవేదన
- పురుగులమందు తాగి పాంకుంట్ల సాయిరెడ్డి మృతి
- రేవంత్ కుటుంబ అరాచకాలపై మాట్లాడినందుకే కక్ష!
- సాయిరెడ్డికి వేధింపులు.. 4 రోజులుగా మరింత తీవ్రం
- ఉదయమే తన ఇంట్లో ఆత్మహత్యకు సాయిరెడ్డి యత్నం
- విషయం తెలిసి సూసైడ్ నోట్ లాక్కెళ్లిన పోలీసులు
- సాయంత్రం కల్వకుర్తిలో సాయిరెడ్డి బలవన్మరణం
- వాళ్లను ఎదిరించి బతకలేం: మృతుడి కుటుంబం
- సీఎం బ్రదర్స్ చేసిన హత్యే.. రేవంత్‌దే బాధ్యత: కేటీఆర్
- ముఖ్యమంత్రి సోదరుల అరాచకాలకు నిదర్శనం: హరీశ్

హైదరాబాద్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి సోదరుల అరాచకాలను ప్రశ్నించడమే అతడు చేసిన తప్పయింది! వాళ్లు చేస్తున్న దాష్టీకాలపై ఇతరులతో చర్చించడమే అతడి పాలిట శాపమైంది. ఓ యూట్యూబ్ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తమ ఆగడాలను బయటపెట్టాడన్న కక్షతో రేవంత్ బ్రదర్స్ సాగించిన వేధింపులకు ఓ నిండు ప్రాణం బలైంది. సొంత ఇంటికి వెళ్లే దారిని కూడా మూసి.. తనపై ఎనుముల సోదరులు నింద వేశారన్న మనస్తాపంతో ఓ మాజీ సర్పంచ్ ఆత్మహత్య చేసుకోవడం రాష్ట్రవ్యాప్తంగా > 2వ పేజీలో



పాంకుంట్ల సాయిరెడ్డి (ఫైల్)

## అదానీ కహానీ వెనుక భారీ కుట్ర?

- 'సోలార్ స్కామ్'లో కొత్త కోణం వెలుగులోకి
- గత నెలలోనే అదానీపై అరెస్ట్ వారెంట్ రెడీ
- జారీ కాకుండా కుట్రలకు తెర లేపిందెవరు?
- ఎఫ్‌బీఐ విచారణనూ అడ్డుకొనేలా పావులు?!
- జార్ఖండ్, మహారాష్ట్ర పోలింగ్ తర్వాతే ప్రకటన
- లంచాల స్కెచ్‌ను అమలు చేసిన సాగర్ అదానీ
- వాట్సాప్ చాట్‌లను బట్టి పోలీసుల ధ్రువీకరణ
- నిరుడు మార్చిలో సాగర్ అదానీ ఎలక్ట్రానిక్ డివైజ్‌లను సీజ్ చేసిన ఎఫ్‌బీఐ ప్రత్యేక ఏజెంట్లు
- విషయం బయటకు రానీయకుండా జాగ్రత్త!!



పోటీ లేకుండా కాంట్రాక్ట్‌లను దక్కించుకొని, అధిక ధరలకు సౌర విద్యుత్తును కొనుగోలు చేసేలా పలు రాష్ట్రాల్లోని ఉన్నతాధికారులకు భారీ లంచాలను ఆఫర్ చేసిన 'అదానీ సోలార్ స్కామ్' కేసులో కొత్త కోణం వెలుగు చూసింది. గత నెల 31నే గౌతమ్ అదానీపై అరెస్ట్ వారెంట్ రెడీ అయినా అది జారీ మాత్రం కాలేదు. కేసు విషయాలూ బయటకు పొక్కలేదు. కేసు గురించి బయటి ప్రపంచానికి తెలియనీయకుండా చేసిందెవరన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది. లంచాలకు స్కెచ్ ఎలా జరిగింది అన్న విషయం బయటకు వచ్చింది. మరోవైపు ఈ కేసు విషయమై కేంద్రం విచారణ జరపాలని అదానీ గ్రూప్‌తో సౌర విద్యుత్తు ఒప్పందాలు చేసుకున్న రాష్ట్రాల నేతలు కోరారు. తాము అదానీ గ్రూప్‌తో ఎలాంటి ఒప్పందాలు చేసుకోలేదని తెలిపారు. అదానీపై అమెరికాలో కేసు నమోదైనందువల్ల ఈ విషయంలో జోక్యం చేసుకోరాదని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. > 7




తెలంగాణ భవన్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు, చిత్రంలో శాసనమండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

# దొంగతో దోస్తానా?

## గజదొంగ అంటూనే అదానీకి రేవంత్ రెడ్‌కార్పెట్: కేటీఆర్

- రూ.12,400 కోట్ల ఒప్పందాల్లో ఎవరి వాటా ఎంత?
- కేసీఆర్ పదేండ్లలో సృష్టించిన తెలంగాణ సంపదను క్రోనీ క్యాపిటలిస్టులు దోచుకునేలా జట్టు కడతారా?
- రేవంత్ సర్కార్ అదానీతో ఒప్పందాలు రద్దు చేసుకోవాలి
- అదానీ దోస్త్ రేవంత్‌పై రాహుల్‌గాంధీ చర్య తీసుకోవాలి
- తెలంగాణలో అదానీ పెట్టుబడులపై బీజేపీ వైఖరేమిటి?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

**"తెలంగాణలో అదానీ వ్యాపార విస్తరణ జరుగుతుంటే కాంగ్రెస్ హైకమాండ్‌కు తెలియదా? చిన్న కార్పొరేషన్ పదవికి కూడా ఢిల్లీ పర్మిషన్ కావాలె. అలాంటిది అదానీతో ఒప్పందాలకు అధిష్ఠానం పర్మిషన్ లేదని భావించాలా? రోజూ అదానీని విమర్శించే రాహుల్‌గాంధీ ఈ ఒప్పందాలకు మద్దతిస్తున్నారా? లేదా? చెప్పాలి. - కేటీఆర్**

హైదరాబాద్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ): మహారాష్ట్రలో అదానీని గజదొంగగా అభివర్ణించిన రేవంత్‌రెడ్డి, తెలంగాణలో మాత్రం ఆయనతో దోస్తీ ఎందుకు కట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. అదానీ అవినీతిపరుడు, దుర్మార్గుడు అని రాహుల్‌గాంధీ విమర్శిస్తుంటే అదే పార్టీకి చెందిన సీఎం రేవంత్‌రెడ్డి అదానీ సంస్థలతో రూ.12,400 కోట్ల ఒప్పందాలు కుదుర్చుకోవడంలో మతలబు ఏమిటి? అని ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో > 7వ పేజీలో

## ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై తేల్చండి

- నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు స్పష్టంచేసిన రాష్ట్ర హైకోర్టు
- నిర్దిష్ట సమయంలోగా ఫిరాయింపు పిటిషన్లను తేల్చాలని సూచన
- స్పీకర్ నిర్ణయాల్లో కోర్టుల జోక్యాన్ని సుప్రీంకోర్టు నిషేధించలేదు
- గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును రద్దుచేసిన డివిజన్ బెంచ్
- పార్టీ ఫిరాయించిన శాసనసభ్యులకు హైకోర్టులో ఎదురుదెబ్బ



హైదరాబాద్, నవంబర్ 22, (నమస్తే తెలంగాణ): పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్లను తేల్చాలని అసెంబ్లీ స్పీకర్‌కు ధర్మాసనం స్పష్టం చేసింది. నిర్దిష్ట సమయంలోగా తేల్చాలని సూచించింది. నిర్దిష్ట సమయాన్ని నిర్వచిస్తూ గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులను ఉదహరించింది. స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే కోర్టును ఆశ్రయించారన్న వాదనలను ధర్మాసనం తిరస్కరించింది. ఇప్పటికే అనర్హత పిటిషన్లు పెండింగ్ ఉన్న సమయాన్ని, ఎమ్మెల్యేల ఐదేండ్ల పదవీ కాలాన్ని దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని పదో షెడ్యూలు లక్ష్యం, ఉద్దేశాలను దృష్టిలో పెట్టుకోవాలని సూచించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్ల మీద విచారణ చేపట్టేందుకు నాలుగు వారాల్లోగా స్పీకర్ షెడ్యూల్‌ను ఖరారు చేయాలంటూ > 8వ పేజీలో

**నిర్దిష్ట కాలమంటే.. 3 నెలలే!**

- ఫిరాయింపుదారుల అనర్హత వేటుపై వ్యవధిలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి
- గతంలో మహారాష్ట్ర ఎన్సీపీ, శివసేన కేసుల్లో సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు > 8


స్పీకర్ జాప్యం చేస్తే.. సుప్రీంకు బీఆర్ఎస్ > 8

## వెల్లివిరిసిన నీలి విప్లవం

- మంచినీటి చేపల పెంపకంలో తెలంగాణకు ఉత్తమ అవార్డు
- బెస్ట్ ఇన్‌ల్యాండ్ స్టేట్‌గా ఎంపిక చేసిన కేంద్రం
- బీఆర్ఎస్ హయాంలో పెరిగిన మత్స్య సంపద
- కేసీఆర్ కృషితో ఎనిమిదేండ్లలో 69 శాతం వృద్ధి
- కాంగ్రెస్ ఏడాది పాలనలో మత్స్యరంగం నిర్వీర్యం > 7

## 10 మంది నక్సల్స్ ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలో ఘటన > 12






ఖమ్మం మార్కెట్‌యార్డులో పత్తి రైతుతో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, గంగుల కమలాకర్, బీఆర్ఎస్ నేతలు ఎర్రోళ్ల శ్రీనివాస్, రాకేశ్‌రెడ్డి తదితరులు

## ముగ్గురు మంత్రులున్నా ఒరిగిందేంది?

- ధాన్యం బోనస్ హామీలు బోగస్ అయ్యాయి
- వరంగల్ డిక్లరేషన్‌ను గాలికొదిలేసిన సర్కార్
- పత్తి, మిర్చి, వరి రైతులకు తప్పని ధరల అరిగోస
- ఏడాదిలో అన్నిపంటలకు సగంమేర తగ్గిన ధరలు
- దళారుల చేతితో దగా పడుతున్న అన్నదాతలు
- మద్యం అమ్మకాలపై ఉన్న శ్రద్ధ వడ్ల ధరపై లేదు
- అక్రమ కేసులు పెడితే వడ్డీతో సహా చెల్లిస్తాం
- ఖమ్మం జిల్లా పర్యటనలో హరీశ్‌రావు ధ్వజం

ఖమ్మం, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ఖమ్మం వ్యవసాయం/మధిర: ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా రైతులకు ఒరిగిందేమీ లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఒకరిపై మరొకరు పైచేయి సాధించే పనిలో ఆ మంత్రులు నిమగ్నమై ఉన్నారని ఎద్దేవా చేశారు. రైతులకు మద్దతు ధర ఎందుకు దక్కడం లేదనే విషయాన్ని ఏఒక్కరోజూ తెలుసుకునే తీరిక ఆ ముగ్గురు మంత్రులకు లేకుండా పోయిందని విమర్శించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని పత్తి యార్డును మాజీ మంత్రులు గంగుల కమలాకర్, పువ్వాడ అజయ్‌కుమార్, > 11వ పేజీలో

## అస్త్ర సన్యాసం.. దేనికి సంకేతం?

- ఎఫ్‌టీఎల్‌లోని అక్రమ నిర్మాణాలు కూల్చివేయం
- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక ప్రకటన
- ఒక్కరోజులో సమస్యలు పరిష్కారం కావని వ్యాఖ్య
- నేడు హిమాయత్‌సాగర్ ఎఫ్‌టీఎల్ హద్దుల నిర్ధారణ
- అందుకు కొన్ని గంటలముందే రంగనాథ్ వ్యాఖ్యలు
- హైడ్రా హ్యాండ్సప్‌తో ఎఫ్‌టీఎల్‌లోని బడాబాబుల అక్రమ నిర్మాణాలను సేఫ్‌గా వదిలేసినట్టేనా?
- బుల్డోజర్ల కింద నలిగిన సామాన్యుడి సంగతేంది?




**5 నెలల్లో హైడ్రా కూల్చిన నిర్మాణ పరిమాణం 4.65 లక్షల చ. అడుగులు**

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ): 'చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న నివాసయోగ్యమైన నిర్మాణాలను కూల్చివేయడం ఇక జరగదు. వాటికి అనుమతులు లేనప్పటికీ కూల్చివేయబోము. రేపు ఎక్కడైనా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఇండ్లు కూలుస్తారంటూ తప్పుడు సమాచారం వచ్చినా అదంతా అబద్ధమని భావించాలి. చెరువును పునరుద్ధరించేటప్పుడు ఎంతవరకు చేయగలుగుతాం అనేది చూస్తాం. ఉదాహరణకు అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట వాస్తవంగా 16 ఎకరాల > 3వ పేజీలో

## వాంకిడి విద్యార్థిని ఆరోగ్యం విషమం



నిమ్స్‌లో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న శైలజ

### వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్న నిమ్స్ వైద్యులు

ఖైరతాబాద్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ): కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషితాహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ ఆరోగ్య పరిస్థితి మరింత విషమించింది. వైద్యులు బాలికకు డయాలిసిస్ చేస్తూ వెంటిలేటర్ సాయంతో ఆర్‌ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. బాలిక శరీరం చికిత్సకు సహకరించడం లేదని, కృత్రిమ శ్వాస అందించాల్సి వస్తున్నదని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప తెలిపారు. వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో > 10వ పేజీలో

## 100 ఎకరాలు.. 3 వేల కోట్లు

**సుల్తాన్‌పూర్‌లోని ప్రభుత్వ భూములపై పెద్దల కన్ను**

- రద్దయిన ఓఆర్సీ పట్టాలు మళ్లీ తెరపైకి..
- రైతుల పేరుపై నాలా కన్వర్షన్‌కు దరఖాస్తులు
- ఇద్దరు మంత్రులు, ఎమ్మెల్యే కనుసన్నల్లోనే!
- కీలక మంత్రికి సింహభాగం, మరో మంత్రికి 25%.. ఎమ్మెల్యేకు 10%, మరో నేతకు 10%
- అధికారి పర్యవేక్షణలోనే గుట్టలు చదును
- 'నమస్తే తెలంగాణ' వివరణ అడిగిన రెండు గంటల్లోనే ఫెన్సింగ్ కూల్చివేతకు ఆదేశం > 11